సాయి సూర్య
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 13 ఏప్రిల్ 2025 | పేజీలు : 4




**ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**

# సాయి సన్నిధిలో ఘనంగా హనుమాన్ చాలీసా





చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 12 చింతపల్లి మండల కేంద్రంలో ని స్థానిక సాయి మందిరంలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని శనివారం వేలాది మంది భక్తులు ఆలయ సందర్శనకు విచ్చేశారు. ఈ సందర్భంగా సాయి సన్నిధిలో ఉదయం నుండి సాయంకాలం వరకు ఎంతో మంది భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఈ సందర్భంగా సాయిని దర్శించుకోవడానికి విచ్చేసిన భక్తులచే ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ. ఆలయ కమిటీ సభ్యులు వేద పండితులచే హనుమాన్ చాలీసాను చెప్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ భక్తులను ఉద్దేశించి శుక్రవారం మాట్లాడారు. రామభక్తుడైనటువంటి హనుమాన్ జయంతిని దేశవ్యాప్తంగా భక్తులు ప్రతి గ్రామంలో హనుమాన్ జయంతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. బలమూ, ధైర్యమూ, పరాక్రమానికి పట్టుదలకు కార్యదీక్షపరుడు ఆ హనుమంతుడని పేర్కొన్నారు. శ్రీరాముని యొక్క అమిత భక్తుడైన హనుమంతుని జన్మదినాన్ని ప్రతి సంవత్సరం చైత్రమాసంలో పౌర్ణమి రోజున ఈ పండుగను జరుపుకుంటారని వారు వివరించారు. హనుమంతుని ఆరాధించడం వల్ల మనకు దుష్టశక్తుల నుండి రక్షణ లభిస్తుందని చెడుపై విజయం సాధించడంలో సహాయపడుతుందని వారన్నారు. హనుమంతుని కరుణ కటాక్షంతో భక్తులంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఈ సందర్భంగా సాయి సన్నిధి నుండి చింతపల్లి ఎక్స్ రోడ్డు వరకు విద్యుత్ కాంతులతో వాహనంపై హనుమాన్ ప్రతిమతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, కోశాధికారి ఊరే కృష్ణయ్య, తడకమళ్ళ శ్రీనివాస్, హనుమాన్ భక్తులు వివిధ సంఘాల నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రైవేట్ పరం కాకుండా 400 ఎకరాలు కాపాడాం



హైదరాబాద్,ఏప్రిల్12(ఆర్ఎన్ఎ) ప్రైవేటుపరం కాబోతున్న 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కాపాడిందని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. భూములపై కోర్టు÷–లో కొట్లాడి వాటిని దక్కించుకున్న ఘనత ఈ ప్రభుత్వానిదని అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంగా

మిగతా 3లో


# చింతపల్లిలో ఘనంగా హనుమాన్ జయంతి, శోభాయాత్ర

చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 12

చింతపల్లి మండల లో విశ్వహిందూ పరిషత్ చింతపల్లి శాఖ, భజరంగ్ దళ్, హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు శనివారం చింతపల్లి మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. బ్రహ్మీ ముహూర్తంలో హనుమాన్ కు అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన హైందవ భక్తులు. అనంతరం సాయంకాల సమయంలో హనుమాన్ శోభాయాత్ర ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చింతపల్లి పురవీధుల గుండా ఏకరూపు కాషాయ వస్త్రాలు ధరించి విద్యుత్ కాంతులు, డిజె సౌండ్ సిస్టం, టపాసులు కాల్చి, భజన పాటలతో హనుమాన్ ధ్వజాలను ధరించి ఆనందంగా రాములోరి కళ్యాణ గేయాలను, హనుమాన్ చాలీసా గానం చేశారు.

అంజనీపుత్రుడైన హనుమంతుడి ఆశీర్వాదంతో ప్రజలకు సకలశుభాలు కలగాలని ప్రార్థించారు. రామ భక్తుడైన హనుమంతుడు మహా శక్తిమంతుడు సకలజనుల సంక్షేమం కోసం రాముడు చేసిన ధర్మయుద్ధంలో హనుమంతుడి పాత్ర ఎంతో కీలకం అని అన్నారు. అలాంటి హనుమంతుడు మన అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకున్నారు. హనుమాన్ జయంతి వేడుకల్లో చింతపల్లి అశేష భక్తజనం పాల్గొని హనుమాన్ జయంతి వేడుకలను విజయవంతం చేశారు. విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్, హనుమాన్ యూత్ అసోసియేషన్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు హనుమాన్ జయంతి కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు సహకరించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.







# అంతర్జాతీయ కవి సమ్మేళనానికి ఎదుళ్ళ బాలరాజ్ ఎంపిక



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 12 : అంతర్జాతీయ కవి సమ్మేళనాన్ని ఇబ్రహీంపట్నం మండలం నాగన్పల్లి గ్రామానికి చెందిన ఎదుల్ల బాలరాజ్ ఎంపికయ్యారు. బాలరాజ్ ఇబ్రహీంపట్నం గురుకుల విద్యాపీఠ్ లో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నారు.

తెలుగు భాషకు పట్టాభిషేకం తెలుగు భాష చైతన్య సమితి 12వ వార్షికోత్సవం సందర్భంగా తెలుగు భాష అంతర్జాతీయ సదస్సు కవి సమ్మేళనం మే8 న హైదరాబాద్ లోని త్యాగరాయ గానసభలో జరిగే తెలుగు భాషా చైతన్య సమితి 12వ వార్షికోత్సవ సభలో పాల్గొనాలని ఆహ్వానాన్ని అందజేశారు. ఈ అహ్వానాన్ని వ్యవస్థాపక అధ్యక్షులు పి.బడేసాబ్, సమన్వయకర్త డాక్టర్ వి.జయప్రకాష్ వాట్సాప్ ద్వారా శనివారం ఎదుళ్ల బాలరాజ్ కు అహ్వాన పత్రికను పంపించినట్లు తెలిపారు. ఈ వార్షికోత్సవ కవి సమ్మేళనంలో కవిత వినిపించనున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ కవి సమ్మేళనానికి తమకు అవకాశం లభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తమకు అవకాశం కల్పించిన సంస్థ నిర్వాహకులకు ఎదుల్ల బాలరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అంతర్జాతీయ కవి సమ్మేళనానికి ఎదుల్ల బాలరాజ్ ఎంపికతో గ్రామస్థులు, పలువురు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# వివిఆర్ ఫౌండేషన్ కళాకారులకు డప్పులు పంపిణీ




ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 12 నేటి కాలంలో డప్పుకున్న ప్రాధాన్యత తగ్గలేదని వి ఆర్ వన్ పౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పరగూడ గ్రామంలోవ్ అంబేద్కర్ యువజన సంఘం భవనం వద్ద ఉప్పరగూడ ఎమ్మార్పీఎస్ నాయక ులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీజేపీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసు పల్లి ప్రతాప్ సమక్షంలో గ్రామంలో గల డప్పుకు కళాకారులకు ఉచితంగా వి ఆర్ వన్ ఫౌండేషన్ ద్వారా డప్పులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బోసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ తన సొంత గ్రామంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయుటకు ముందుకు వచ్చిన వి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కంబాలపల్లి భాస్కర్ మాట్లాడారు. మాజీ సర్పంచులు బోడ కృష్ణ, బండిమీద కృష్ణ అనంతరం గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నరాల మల్లేష్, గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు నర్కుడి మహేందర్, మాదిగ జేఏసీ అధ్యక్షుడు నరాల చంద్రపాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రావ ుం లో గల , కాంగ్రెస్ నాయకులు మడు పు వెంకటేష్, బోస్ పల్లి అరుణ్ కుమార్, యువకులు చింతపట్ల యాదగిరి, నరాల రఘు, బోసుపల్లి నర్సింహ్మా, నలోల నర్సింహ్మా, .నల్లోల వినయ్ కుమార్, బుగ్గ రాములు ల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు చేయూతను ఇచ్చేలా పథకాల అమలు

## ట్వీట్ చేసిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్12(ఆర్ఎన్ఎ):

తెలంగాణలో పాలన మారిన కొద్ది నెలల లోపే, సామాన్య ప్రజల జీవనశైలిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్ ద్వారా ప్రకటించారు. దేశంలో అత్యధిక ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణ, ఇప్పుడు అత్యల్ప ద్రవ్యోల్బణం కలిగిన రాష్ట్రంగా మారడం ప్రజల ప్రభుత్వ విజయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజలు తీవ్రంగా ద్రవ్యోల్బణ భారం ఎదుర్కొనాల్సి వచ్చిందని, ముఖ్యంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకిన సందర్భాలు తరచూ చూశామని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత, సాధారణ ప్రజానీకాన్ని కేంద్రీకరించి అమలు చేస్తున్న విధానాలు తక్షణ ఉపశమనం కలిగించాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపేర్కొన్న పలు కీలక కార్యక్రమాలు ఇప్పటికే అమల్లో ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి ఆర్థిక భారం తగ్గించడం సాధ్యమైంది. గ్యాస్ సిలిండర్ ధరలు దేశవ్యాప్తంగా పెరుగుతున్న సమయంలో, తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వినూత్నంగా నిలిచింది. ఇళ్లకు ఉచితంగా 200 యూనిట్ల వరకు విద్యుత్ ఇవ్వడం ద్వారా మధ్య తరగతి మరియు పేద కుటుంబాలకు భారం తగ్గింది. ఆరోగ్య సంరక్షణలో అద్భుతమైన పరిష్కారంగా, సామాన్య ప్రజలకు వైద్య ఖర్చులను భరించే అవకాశం. ఇప్పటికే ఉన్న రేషన్ సౌకర్యాన్ని మరింత మెరుగుపరిచి, అధిక నాణ్యత కలిగిన బియ్యాన్ని ఉచితంగా అందిం చడం ద్వారా పోషకాహార భద్రతను పెంచారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ టీ–÷–వట్ చివర్లో, 'ఇది మార్పు..!! ఇది ప్రజల ప్రభుత్వం..!!' అంటూ తన ప్రభుత్వ తీరును గర్వంగా ప్రకటించారు. ప్రజల ఆకాంక్షలకు తగ్గ విధం గా చర్యలు తీసుకుంటామని, ఇది సరళమైన హామీ కాదని – అమలులోనే చూపిస్తున్నామని తెలిపారు.



# గొడకొండ్ల ఆంజనేయ స్వామి దేవాలయంలో అన్న ప్రసాద వితరణ

చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 1 చింతపల్లి మండలం పరిధిలోని గొడకొండ్ల గ్రామంలో నెలకొన్న శ్రీ ఆంజనేయస్వామి పురాతన దేవాలయంలో శ్రీరామ భక్తుడగు హనుమ జయంతిని పురస్కరించుకొని ఘనంగా స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వేణుగోపాల స్వామి గుడి చైర్మన్ అంగిరేకుల గోపాల్, మాజీ చైర్మన్ మల్లోజు జగనాచారి, తెదేపా రాష్ట్ర నాయకులు డాక్టర్ విజయకుమారులు భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ  దేశవ్యాప్తంగా ఆంజనేయస్వామి దేవాలయం లేని గ్రామం ఉండదని ఈరోజు శ్రీరామ భక్తుడైన హనుమ జయంతిని దేశవ్యాప్తంగా భక్తులు ప్రతి గ్రామంలో భక్తిశ్రద్ధలతో  హనుమ జయంతి ఉత్సవాలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం చైత్ర మాసంలో పౌర్ణమి రోజున ఈ పండుగను జరుపుకుంటారని వారు పేర్కొన్నారు. అంజనీ పుత్రుడైన హనుమంతుడి ఆశీర్వాదంతో ప్రజలకు సకల శుభాలు కలగాలని, శ్రీరామ భక్తుడైన హనుమంతుడు శక్తివంతుడు సకల జనుల



సంక్షేమం కోసం శ్రీరాముడు చేసిన ధర్మ యుద్ధంలో హనుమంతుడి పాత్ర ఎంతో కీలకమని వారు అన్నారు. అలాంటి హనుమంతుడు ప్రజల అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ ఇడుకుళ్ళ ఎట్టయ్య కుమారులు రాము, భరతులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు భక్తులు, గ్రామ పెద్దలు వివిధ సంఘాల నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రైవేట్ పరం కాకుండా 400 ఎకరాలు కాపాడాం

చెప్పినప్పటికీ కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఏఐ వీడియోలు సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమాల్లో ఫేక్ వీడియోలు వైరల్ చేసి దుష్ప్రచారం చేశారు. హెచ్‌సీయూ భూములు, పరిసరాల్లో ఏనుగులు ఉన్నాయా? విద్యార్థులను ప్రభావితం చేసి ప్రభుత్వ పనులను అడ్డుకోవ లని చూస్తున్నారు. హైదరాబాద్‌కు పెట్టుబడులు, ఉద్యోగాలు రావొద్దని కుట్ర చేస్తున్నారు. సెబీ నిబంధనలకు అనుగుణంగానే బాండ్ల జారీ పక్రియ ఉంటుంది. ఐసీఐసీఐ నుంచి మేం ఎలాంటి లోన్లు తీసుకోలేదు. కంచ గచ్చిబౌలి భూములపై ఎలాంటి వివాదాలు లేవు. రాష్ట్ర ప్రజల సంక్షేమ కార్యక్రమాల కోసమే నిధులు సేకరిస్తున్నాం అని శ్రీధర్‌బాబు తెలిపారు. ఇదిలావుంటే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై మాజీ మంత్రి,

# అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 12 బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి  భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ముందుకు నూతనంగా ఎన్నికైన అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నిమ్మ చంద్రయ్య అన్నారు. శనివారం చింతపల్లి మండల పరిధిలోని వింజమూరు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా నిమ్మ చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి గా పోలే చిన్న, కోశాధికారిగా ఆరె కంటి  మురళి, సహాయ కార్యదర్శిగా గార్లపాటి రవిచంద్ర, ఇరిగి కోటేష్, ఆర కంటి పృథ్వీరాజ్,

ఉపాధ్యక్షులు గా ఆరె కంటి  కోటేష్, ఏర్పుల సంజీవ, ఏర్పుల వీరేష్, వీరితో పాటు మరి కొంతమంది సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు పోలే యాదయ్య, ఆరె కంటి జంగయ్య, ఆరె కంటి శ్రీనివాస్, ఆరె కంటి మైసయ్య, ఆరె కంటి రాధాకృష్ణ, ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఈ ఎన్నిక సమావేశ కార్యక్రమంలో ఆరె కంటి డా వలయ్య, విజయ్ కుమార్, సాయి, భగత్, రాజేందర్, పెద్ద రాములు, శంకరయ్య, వీరయ్య, లాలయ్య, కేతేశ్వర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**రైతులు ఐకెపి సెంటర్లలోనే అమ్ముకోవాలి**
**సిరిపురం తాగునీటి సమస్యపరిష్కరిస్తా**
**స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడి**



జనగామ,ఏప్రిల్12రైతు సంక్షేమం, పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. లింగాల ఘనపూర్ మండలానికి అశ్వరావుపల్లి కుడి కాలువ ద్వారా మొట్ట మొదటిసారి గోదావరి జలాలు తీసుకురాగలిగామని శ్రీహరి అన్నారు..లింగాల ఘనపూర్ మండలం సిరిపురం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమనికి, వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేస్తోందని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు- చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యానికి మద్దతు ధర అందించడంతో పాటు సన్నాలకు 500బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. సన్నాలకు 2320 రూపాయలు, దొడ్డు రకానికి 2300రూపాయల మద్దతు ధర అందిస్తున్నట్లు వెల్లడించారు. బయట మార్కెట్ లో తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకొని రైతులు నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ, రైతు భరోసా, సన్నాలకు 500బోనస్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని తెలిపారు. సిరిపురం గ్రామంలో త్రాగు నీటి సమస్య ఉన్న విషయం నా దృష్టికి వచ్చిందని వారం రోజులలో త్రాగు నీటి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అశ్వరావుపల్లి కుడి కాలువ ద్వారా లింగాల ఘనపూర్ మండలంలోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందిస్తానని అన్నారు. జనగామ నుండి జీడికల్ రోడ్డు జూన్ లోగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, మండల అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

### 400 ఎకరాలు ఎవరికి తాకట్టుపెట్టారు

హైదరాబాద్,ఏప్రిల్12 కంచ గచ్చిబౌలి భూములను మేము తనఖా పెట్టుకోలేదని ఐసిఐసిఐ బ్యాంకు విడుదల చేసిన ప్రకటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. టీ-జీఐఐసీ ద్వారా 400 ఎకరాలు తనఖా పెట్టి రుణం పొందామని అసెంబ్లీలో నేను అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పింది. మరి నేడు ఐసిఐసిఐ బ్యాంక్ మేము తనఖా పెట్టుకోలేదు అని చెబుతోంది. అంటే ఆ 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూమిని ప్రభుత్వం ఎవరి వద్ద తనఖా పెట్టినట్లు-? రేవంత్ రెడ్డి తన బ్రోకర్ కంపెనీలకు తనఖా పెట్టారా ? 400 ఎకరాల తనఖా విషయంలో దాగి ఉన్న చీకటి కోణం ఏమిటి? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దీనిమీద శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. మేము తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కి(టీ-ఎస్‌ఐఐసీ) ఎటు-వంటి మార్టిగేజ్ రుణం అందించలేదని, అలాగే ఈ బాండ్ల జారీకి సంబంధించి టీ-ఎస్‌ఐఐసీ మా వద్ద ఎట్టి స్థలాన్ని మార్టిగేజ్ చేయలేదని స్పష్టంగా తెలియజేయదల్చు కున్నాము. మేము కేవలం బాండ్ల జారీ ద్వారా వచ్చే నిధుల స్వీకరణ, వడ్డీ చెల్లింపునకు సంబంధించి టీ-ఎస్‌ఐఐసీకి అకౌంటు- బ్యాంకుగా మాత్రమే వ్యవహరించాము.'

## తమిళనాడు బిజెపి అధ్యక్షుడిగా నాగేంద్రన్

**కిషన్ రెడ్డి సమక్షంలో సజావుగా ఎన్నిక**

చెన్నై,ఏప్రిల్12 భాజపా తమిళనాడు అధ్యక్షుడిగా పార్టీ నేత, తిరునల్వేలి ఎమ్మెల్యే నైనార్ నాగేంద్రన్ ఎన్నికయ్యారు. అన్నామలై రాజీనామాతో పార్టీ కొత్త అధ్యక్షుడని ఎన్నుకుంది. అన్నా డిఎంకెతో పొత్తు కుదరిని దరిమిలా మరుసటి రోజే కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరగడం గమనార్హం. చెన్నైలో నిర్వహించిన పార్టీ సమావేశంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ ఛుగ్‌లు ఈమేరకు ప్రకటన చేశారు. నాగేంద్రన్ ఒక్కరి నుంచే నామినేషన్ రావడంతో ఆయనకే ఈ పదవి ఖరారైంది. ఈ ఎన్నిక వెనక కేంద్ర మంత్రి అమిత్ షా నిర్ణయాలు కీలకంగా పనిచేసినట్లుగా సమాచారం. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాజపా, అన్నాడీఎంకేలు జట్టు-కట్టిన వేళ ఈ పరిణామం చోటుచేసుకుంది., పన్నీరుసెల్వం ప్రభుత్వాల్లో పలు శాఖలకు మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. ప్రభుత్వ పాలన, ప్రజలతో మేమకం, రాజకీయాల్లో వ్యూహాలపై పట్టు- ఉండటంతో.. అధిష్ఠానం ఆయన వైపు మొగ్గుచూపినట్లు- విశ్లేషకుల అంచనా. అన్నాడీఎంకే, భాజపాలను సమన్వయం చేసుకోవడంలో కీలకంగా వ్యవహరిస్తారని భావిస్తున్నారు.

**రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి: గొంగిసునీత**

భువనగిరి,ఏప్రిల్12: బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రాజేపేట మండల కేంద్రంలో మాట్లాడుతూ... ఎలకుర్తిలో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గులాబీ శ్రేణులు దండుగా కదిలి వచ్చి సభను విజయవంతం చేయాలన్నారు.

## గ్రూప్ పరీక్షలపై అసత్య ఆరోపణలు

### బిఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డికి పరువు నష్టం నోటీసులు

హైదరాబాద్,ఏప్రిల్12): బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డికి టీ-జీపీఎస్సీ పరువునష్టం దావా నోటీసులు జారీ చేసింది. గ్రూప్ 1 ఫలితాల విషయంలో తమపై తప్పుడు ఆరోపణలు చేశారని ఈ మేరకు నోటీసులు ఇచ్చింది. వారం రోజుల్లో సమాధానం ఇచ్చి క్షమాపణలు చెప్పాలని టీ-జీపీఎస్సీ డిమాండ్ చేసింది. వారం రోజుల్లో సమాధానం చెప్పకపోతే పరువునష్టం కేసులు, ఇతర క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని హెచ్చరించింది. తదుపరి టీ-జీపీఎస్సీపై రాకేష్ రెడ్డి ఎటువంటి ఆరోపణలు చేయొద్దని, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టద్దని ఆంక్షలు విధించింది. గ్రూప్ 1 మెయిన్స్‌లోని అన్ని పేపర్లను రీ వాల్యుయేషన్ చేయాలని, వాల్యుయేషన్‌లో జరిగిన తప్పిదాలను ప్రభుత్వం సరిద్దాలని రాకేష్ రెడ్డి ఇటీవల మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు. గ్రూప్ 1లో తెలుగు మీడియం అభ్యర్థులకు తీరని అన్యాయం జరిగిందన్నారు.

గ్రూప్ -1 మెయిన్స్ రాసిన వారిలో 40 శాతం తెలుగు మీడియం అభ్యర్థులు ఉన్నారని.. కానీ వారిలో ఒక్కరు కూడా టాప్ ర్యాంకులో రాలేదని తెలిపారు. ఈ మెయిన్స్ పరీక్షలను 45 కేంద్రాల్లో నిర్వహిస్తే కేవలం రెండు కేంద్రాల్లోనే 72 మంది ఎలా ట్యాప్ ర్యాంక్‌లో నిలిచారో టీ-జీపీఎస్సీ చెప్పాలన్నారు. టీ-జీపీఎస్సీ ద్వారా తెలుగు మీడియంను చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు. 18, 19వ కేంద్రాల్లో అవకతవలకు జరిగాయనే అనుమానం ఉందన్నారు. ఏపీపీఎస్సీలో 6 వేల పేపర్లను దిద్దేందుకు 40 రోజుల సమయం తీసుకుంటే.. ఇప్పుడు 20 వేల పేపర్లను అతి తక్కువ సమయంలో ఎలా దిద్దారని ప్రశ్నించారు. గ్రూప్ పరీక్షల నిర్వహణే తప్పుల తడక అంటూ రాకేష్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ వ్యాఖ్యలపై టీ-జీపీఎస్సీ సీరియస్ అయ్యింది. తప్పుడు ఆరోపణలపై సమాధానం చెప్పాల్సిందే అంటూ రాకేష్ రెడ్డికి టీ-జీపీఎస్సీ పరువునష్టం దావా నోటీ-సులు జారీ చేసింది